akshara printers
An ISO 9001-2015 Certified
WANTED
ADS DESIGNERS

OFF : 19-8-85/F6, SSS COMPLEX, ANNAMAIAH CIRCLE, TIRUPATI-517501.
CELL:9490400684, 9393623191
Email : aksharasriprinters@gmail.com

ఆర్ఎన్ఐ/2009/ 28733
స్థాపితం : 2003

# ఆంధ్రనాడు
తెలుగు దినపత్రిక

సంపుటి : 22 సంచిక: 61 తిరుపతి తేది : బుధవారం 03 జూన్ 2026 పేజీలు : 08 ధర : రూ.6 PUBLISHED FROM TIRUPATI, CHITTOOR, ANNAMAIAH, ANANTHAPUR DISRICTS



## ఐదుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

- సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం
- ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకంతో 37కి చేరిన జడ్జిల సంఖ్య
- కొత్తగా నియమితులైన వారిలో ఒక మహిళా సీనియర్ అడ్వకేట్
- సుప్రీంకోర్టులో తొలిసారిగా ఝార్ఖండ్‌కు ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ -ఆంధ్రనాడు, జూన్ 02

సుప్రీంకోర్టుకు కొత్తగా మరో ఐదుగురు న్యాయమూర్తులు వచ్చేశారు. వారి చేత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 37కు చేరుకుంది. ప్రస్తుతం ఒకే ఒక్క పోస్టు ఖాళీగా ఉంది. సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య పెరగడంతో .. కొత్త న్యాయమూర్తుల

- మిగతా 2లో..

## 2027 గోదావరి పుష్కరాలు
# చరిత్రలో నిలిచిపోవాలి

- 2027 గోదావరి పుష్కరాలను అట్టహాసంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడి
- ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు అఖండ గోదావరి కారిడార్ అభివృద్ధికి సూచన
- ఆరు జిల్లాల్లో 525 ఘాట్లు, 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా
- జూన్ 24 కల్లా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశం

అమరావతి -ఆంధ్రనాడు, జూన్ 02



2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మంత్రుల కమిటీ, ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని, ఇది యాత్రికులకు అదనపు ఆకర్షణగా నిలుస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ధవళేశ్వరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు ఉన్న ప్రాంతాన్ని 'అఖండ గోదావరి కారిడార్'గా అభివృద్ధి చేయాలని సూచించారు. పుష్కరాల కోసం అభివృద్ధి చేసే అన్ని మౌలిక సదుపాయాలు గోదావరి బేసిన్ ప్రాంతానికి శాశ్వత ఆస్తులుగా మారాలని ఆకాంక్షించారు. ఈ పుష్కరాలతో రాజమహేంద్రవరం ఒక ప్రధాన మహానగరంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో

- మిగతా 2లో..



## లాటరైట్‌కు 'సేవింగ్ క్లాజ్' ఇవ్వండి...

- కిషన్ రెడ్డికి చంద్రబాబు లేఖ
- కొత్త నిబంధనలతో ఏపీలో 402 గనుల లీజుల ప్రక్రియ నిలిపివేత
- పాత దరఖాస్తులకు 'సేవింగ్ క్లాజ్' కింద రెండేళ్ల వెసులుబాటుకు విజ్ఞప్తి
- పరిశ్రమలకు ముడిసరుకు, ఉపాధి నిలబెట్టాలని లేఖలో స్పష్టీకరణ

అమరావతి-ఆంధ్రనాడు, జూన్ 02

లాటరైట్ ఖనిజం వర్గీకరణలో కేంద్ర ప్రభుత్వం చేసిన మార్పుల వల్ల రాష్ట్రంలో తలెత్తిన ఇబ్బందులను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర గనుల శాఖామంత్రి కిషన్ రెడ్డికి మంగళవారం లేఖ రాశారు. పెండింగ్‌లో ఉన్న గనుల లీజు దరఖాస్తుల విషయంలో వెసులుబాటు కల్పించాలని ఆయన కోరారు. లాటరైట్‌లో అల్యూమినియం శాతం 20 లేదా

- మిగతా 2లో..

## తెలంగాణ ఏమైనా
# మీ అయ్య జాగీరా?

- రావొద్దనడానికి మీరెవరు: పవన్ కల్యాణ్ ఫైర్
- తెలంగాణలో ఇకపై జనసేన పోటీ చేస్తుందని పవన్ ప్రకటన
- బెదిరింపులకు, హెచ్చరికలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- చెరువు కబ్జా ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్
- తాను తెలంగాణకు వ్యతిరేకం కాదని, విభజన తీరునే తప్పుపట్టానని వెల్లడి
- అధికారంపై ఆశ లేదు, సమాజంలో మార్పు మాత్రమే లక్ష్యమని ఉద్ఘాటన



హైదరాబాద్-ఆంధ్రనాడు, జూన్ 02

తెలంగాణ గడ్డతో తనకు రాజకీయాలకు అతీతమైన అనుబంధం ఉందని, ఈ ప్రాంతంపై ఎనలేని ప్రేమ ఉందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. తనపై కొందరు చేస్తున్న విమర్శలు, బెదిరింపుల నేపథ్యంలో ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఘాటుగా స్పందించారు. ఇకపై తెలంగాణలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని సంచలన ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి తెరలేపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావని, ఇక్కడ నీకేం పని అని కొందరు నన్ను ప్రశ్నిస్తున్నారు. దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ఏమైనా వాళ్ల అయ్య జాగీరా? ఇలాంటి

- మిగతా 2లో..



## యువత జీవితాలను డ్రగ్ డీలర్లు నాశనం చేస్తున్నారు !

- మాదక ద్రవ్యాల కేసులో నిందితునికి బెయిల్ నిరాకరించిన సుప్రీం

న్యూఢిల్లీ -ఆంధ్రనాడు, జూన్ 02

మాదకద్రవ్యాల రవాణా, సరఫరాకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు మంగళవారం వ్యాఖ్యానించింది. ఒక తరం తర్వాత మరొక తరం యువత జీవితాలను డ్రగ్ డీలర్లు నాశనం చేస్తూ వస్తున్నారని విమర్శించింది. మాదకద్రవ్యాల నిరోధక చట్టం, 1985 నిబంధనల కింద 2022 జూన్‌లో అరెస్టయిన నిందితుడి బెయిల్ పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ షీల్ నాగు, జస్టిస్ వి.మోహనలతో కూడిన బెంచ్ తోసిపుచ్చింది. మద్రాసు హైకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ నిందితుడు సుప్రీంను

- మిగతా 2లో..

## జనసేన సభ నిర్వహణ పిటిషన్ తిరస్కరణ



హైదరాబాద్ -ఆంధ్రనాడు, జూన్ 02

హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించ తలపెట్టిన జనసేన సాధకుల సమావేశానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన హౌస్‌మోషన్ పిటిషన్‌ను హైకోర్టు రిజిస్ట్రీ తిరస్కరించింది. గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సమావేశం నిర్వహించేందుకు జనసేన పార్టీ అనుమతి కోరగా సైబరాబాద్ పోలీసులు శాంతిభద్రతల కారణాలను

- మిగతా 2లో..

## ఆషామాషీగా తీసుకోవద్దు

- ఎస్ఐఆర్ పై టిడిపి నేతల వర్క్‌షాపులో చంద్రబాబు హెచ్చరిక
- కూటమి పార్టీలతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి

అమరావతి-ఆంధ్రనాడు, జూన్ 02

రాష్ట్రంలో చేపట్టనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్ -సర్) కార్యక్రమంను ఆషామాషీగా తీసుకోవద్దని తెలుగుదేశం పార్టీ నేతలను ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఎస్ఐఆర్ పై టిడిపి కేంద్ర కార్యాలయంలో ఎంఎల్ఎలు, ఎంపిలు, ఎంఎల్‌సిలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, పరిశీలకులు, బూత్ స్థాయి ఏజెంట్లకు మంగళవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఎస్ఐఆర్ పట్ల వ్యవహరించాల్సిన తీరుపై దిశానిర్దేశం చేశారు.




"సర్"పై అవగాహన పెంచుకోండి, అప్రమత్తంగా ఉండండి.- అని ఆయన అన్నారు. మన ఓట్లు ఉన్నాయో లేదో పక్కాగా చూసుకోవాలని, రాష్ట్రం నుంచి వేరే ప్రాంతాలకు పనుల నిమిత్తం

- మిగతా 2లో..

## రష్యా చేరుకున్న ఏపీ మంత్రి నారా లోకేష్

- పెట్టుబడుల కోసం రష్యా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేష్
- మాస్కోలో ఘనస్వాగతం పలికిన ఎన్నారైలు, ఎంబసీ అధికారులు
- ఆరు రోజుల పాటు కొనసాగనున్న పర్యటన
- సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక సదస్సులో పాల్గొననున్న లోకేష్
- పారిశ్రామికవేత్తలతో భేటీ అయి ఏపీకి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం



అమరావతి-ఆంధ్రనాడు, జూన్ 02

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనకు వెళ్లారు. ఆరు రోజుల అధికారిక పర్యటనలో

- మిగతా 2లో..

## 2027 గోదావరి పుష్కరాలు
# చరిత్రలో నిలిచిపోవాలి

(మొదటిపేజీ తరువాయి)
మొత్తం 525 ఘాట్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పుష్కరాలకు దాదాపు 9.95 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. యాత్రికుల సౌకర్యార్థం రహదారి, రైల్వే ట్రాఫిక్ నిర్వహణపై దృష్టి పెట్టాలని, పుష్కర ఘాట్లకు క్రమపద్ధతిలో నంబర్లు కేటాయించాలని ఆదేశించారు. ప్రత్యేక రైళ్లు, కేంద్రం నుంచి ఆర్థిక సహాయం కోరుతూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాయాలని అధికారులకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన క్షేత్రస్థాయి పర్యటన సిఫార్సులను కూడా ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. జూన్ 24 నాటికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని, ఆ తర్వాత పుష్కరాలకు అధికారికంగా కౌంట్‌డౌన్ ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు.

# ఐదుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి)
నియామకం కోరుతూ మే 16న ఆర్డినెన్స్ జారీ చేశారు. సుప్రీం కోర్టులో సుమారు 93 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో పంజాబ్-హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి షీల్ నాగు, సీనియర్ న్యాయవాది వి. మోహన్ , బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ సచ్‌దేవ్, జమ్మూకశ్మీర్ అండ్ లడాక్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అరుణ్ పల్లి ఉన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ ఏడాది చివరలో నలుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టులో ప్రస్తుతం జస్టిస్ బివి నాగరత్న మాత్రమే మహిళా న్యాయమూర్తిగా ఉన్నారు. ఇప్పుడు జస్టిస్ మోహన బాధ్యతలు చేపట్టడంతో సుప్రీంకోర్టులో మహిళా న్యాయ మూర్తుల సంఖ్య రెండుకు చేరింది. సుప్రీంకోర్టులో న్యాయవాదిగా ఉంటూ అదే న్యాయ స్థానానికి న్యాయమూర్తి అయిన వారి సంఖ్య 12కు చేరింది. అయితే, వయసు రీత్యా కొత్త న్యాయమూర్తుల్లో ఎవరూ సీజేఐగా పదోన్నతి పొందే అవకాశం లేదు.

# లాటరైట్‌కు 'సేవింగ్ క్లాజ్' ఇవ్వండి...

(మొదటిపేజీ తరువాయి)
అంతకంటే ఎక్కువ ఉంటే, దాన్ని ఉప ఖనిజంగా కాకుండా బాక్సైట్‌గా (మేజర్ మినరల్) పరిగణించాలని కేంద్రం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఏపీలో గనుల లీజుల ప్రక్రియ పూర్తిగా స్తంభించిపోయిందని చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త నిబంధనల వల్ల, మైనర్ మినరల్ కింద ప్రాసెస్ చేస్తున్న 402 గనుల లీజు దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసినట్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. నిలిచిపోయిన వాటిలో 19 లెటర్ ఆఫ్ ఇంటెంట్, 113 ప్రభుత్వ భూములు, 255 అటవీ భూములు, 15 పట్టా భూములకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని వివరించారు. పాత నిబంధనల ప్రకారమే వందలాది మంది దరఖాస్తుదారులు అప్లికేషన్ ఫీజులు, భూముల కొనుగోళ్లు, అటవీ అనుమతుల కోసం ఇప్పటికే కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. గతంలో మైకా, క్వార్ట్జ్, బౌరైట్స్ వంటి ఖనిజాలను మైనర్ నుంచి మేజర్ కేటగిరీకి మార్చినప్పుడు కేంద్రం 'సేవింగ్ క్లాజ్' ఇచ్చిందని గుర్తుచేశారు. అదే తరహాలో లాటరైట్ ఖనిజానికి కూడా సేవింగ్ క్లాజ్ వర్తింపజేసి, పెండింగ్‌లో ఉన్న 402 దరఖాస్తులను పాత నిబంధనల ప్రకారమే ప్రాసెస్ చేయడానికి రెండేళ్ల పాటు వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సడలింపు ఇస్తే దరఖాస్తుదారులకు ఆర్థిక నష్టం జరగదని, న్యాయపరమైన వివాదాలు నివారించవచ్చని తెలిపారు. సేవింగ్ క్లాజ్ అమలు చేస్తే సిమెంట్, ఐరన్ ఓర్, రోడ్డు నిర్మాణ పరిశ్రమలకు ముడిసరుకు కొరత లేకుండా ఉపాధి అవకాశాలు నిలబడతాయని చంద్రబాబు తన లేఖలో స్పష్టం చేశారు.

# యువత జీవితాలను డ్రగ్ డీలర్లు నాశనం చేస్తున్నారు !

(మొదటిపేజీ తరువాయి)
ఆశ్రయించాడు. ఈ కేసులో నిందితుడు పెట్టుకున్న ఆరవ బెయిల్ పిటిషన్ ఇదని పేర్కొంటూ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడానికి తిరస్కరించింది.
2022 జూన్ 11న పిటిషనర్ మరో ఇద్దరు వ్యక్తులతో ఒక సంచీ పట్టుకుని రోడ్డుపై నిలుచుని వుండగా పోలీసులను చూసి వారు పారిపోవడానికి యత్నించారని, దాంతో వారిని పట్టుకోగా పిటిషనర్ వద్ద దాదాపు 10.15 గ్రాముల బరువున్న ఎండిఎంఎ ఎక్స్టసీ టాబ్లెట్‌లు దొరికాయని ప్రాసిక్యూషన్ పేర్కొంది. ఆ మాదకద్రవ్యాలను జులై 5న చెన్నైలోని ప్రత్యేక కోర్టు ముందు పెట్టగా, సంబంధిత విచారణా కోర్టు ఆమోదం లేకుండానే పోలీసులు దాన్ని తమ వద్ద అట్టిపెట్టుకున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది మద్రాసు హైకోర్టులోవాదించారు. ఆరు మాసాల్లోగా విచారణ పూర్తి చేయాలని 2024 నవంబరులో హైకోర్టు ఆదేశించినా ఇంతవరకు విచారణ పూర్తి కాలేదని సహ నిందితుడికి బెయిల్ మంజూరు చేశారని తెలిపారు. వాణిజ్యపరంగా విక్రయించడానికి వీలైనటువంటి మొత్తంలో, రూపంలో ఆ మాదకద్రవ్యాలు వున్నాయని ప్రాసిక్యూషన్ పేర్కొంది.

# అక్కాచెల్లెళ్లు సజీవ దహనం

**ఏలూరు –ఆంధ్రనాడు, జూన్ 02**: ఏలూరు జిల్లా వేలేరుపాడులో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో అక్కాచెల్లెళ్లు సజీవ దహనమయ్యారు. ఈ విషాద ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక బజార్ సెంటర్‌లో కల్లు విక్రయిస్తూ పలగాని సావిత్రి (60) జీవనం సాగిస్తున్నారు. తనకు తోడుగా ఉంటుందని భావించి సూర్యాపేట జిల్లాలో ఉంటున్న అక్క సిగ పుల్లమ్మ (64)ను ఇటీవల సావిత్రి తీసుకువచ్చారు. ఇద్దరూ కలిసి వేలేరుపాడులో ఉంటున్నారు. ఈ క్రమంలో తమ ఇంట్లో నిద్రిస్తుండగా సోమవారం అర్ధరాత్రి ఒక్క సారిగా మంటలు వ్యాపించాయి. స్థానికులు గుర్తించి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించే క్రమంలో మరో ఇంటికి మంటలు వ్యాపించాయి. మంటల తీవ్రతకు ఇంట్లోని గ్యాస్ సిలిండర్లు ఒక్కసారిగా పేలిపోవడంతో అగ్నికీలలు భారీగా ఎగసి పడ్డాయి. మంటలను అదుపుచేసేందుకు స్థానికులకు సాధ్యపడకపోవడంతో కుక్కు నూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే పుల్లమ్మ, సావిత్రి సజీవదహనమయ్యారు. వారు నిద్రి స్తున్న మంచంపైనే బూడిదయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా?

(మొదటిపేజీ తరువాయి)
బెదిరింపులకు భయపడే వ్యక్తిని నేను కాదు," అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో తనను తిరగనివ్వబోమని బెదిరించినప్పుడు, తన 'వారాహి' వాహనానికి అనుమతులు ఇచ్చి అండగా నిలబడింది తెలంగాణ సమాజమేనని ఆయన గుర్తుచేశారు. జనసేన పార్టీ పుట్టిందే తెలంగాణ నడిబొడ్డున అని, ఈ గడ్డ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనకు ఉందని స్పష్టం చేశారు.

**విభజన తీరునే వ్యతిరేకించాను**

తాను ఎన్నడూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకం కాదని పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. "రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నేను వ్యతిరేకించాను. పార్లమెంట్ తలుపులు మూసి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టాను. అంతేగానీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేను ఎప్పుడూ గౌరవించాను. సామాజిక తెలంగాణ రావాలన్నదే నా ఆకాంక్ష" అని వివరించారు. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదాన్ని పట్టుకుని, ప్రెస్ క్లబ్‌లో సమావేశాలు పెట్టి మరీ తనను తిట్టే స్థాయికి కొందరు దిగజారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్**

తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపైనా పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. "హైదరాబాద్‌లో నేను ఒక చెరువును కబ్జా చేశానని ఆరోపిస్తున్నారు. నేను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నా. ఆ భూమిని పరిశీలించండి. నేను కబ్జా చేశానని నిరూపణ అయితే, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవచ్చు. నాపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు" అని బహిరంగ సవాల్ విసిరారు. తనకు అధికారం మీద ఆశ లేదని, ఏపీలోనే తాను అధికారాన్ని ఆశించలేదని, అలాంటిది తెలంగాణలో ఎందుకు ఆశిస్తానని ప్రశ్నించారు. వ్యవస్థలో మార్పు తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**క్షేత్రస్థాయిలోకి జనసేన.. ఇక పోటీయే**

తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయాలని క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు ఎప్పటినుంచో కోరుతున్నారని పవన్ తెలిపారు. "ఇన్నాళ్లూ ఓపిక పట్టాం. ఇకపై ఊరుకునేది లేదు. నేనే స్వయంగా తెలంగాణ అంతటా పర్యటిస్తాను. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుంది. ఎవరు ఏం చేసుకుంటారో చూసుకోండి" అంటూ తన రాజకీయ ప్రత్యర్థులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. తనను విమర్శిస్తున్న నాయకులు కనీసం ఆదిలాబాద్ అడవుల్లో కూడా పర్యటించి ఉండరని, తనకు తెలంగాణలోని ప్రతి మూల తెలుసని ఆయన అన్నారు. ఈ ప్రకటనతో తెలంగాణ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆషామాషీగా తీసుకోవద్దు

(మొదటిపేజీ తరువాయి)
వెళ్ళిన వారి ఓట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 'ఎన్నికల్లో ఓటర్ల జాబితాలను ఆధారం చేసుకుని వ్యూహాలు, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని 'సర్' ప్రక్రియపై రాష్ట్ర స్థాయి నేతలు మొదలుకుని. గ్రామస్థాయి వరకు ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలి– అని చెప్పారు. 'వర్చువల్‌గా మహానాడును నిర్వహించుకోవడం సాధ్యమా అనే అనుమానాలను పటాపంచలు చేస్తూ సక్సెస్ చేసుకోగలిగాం. ఇప్పుడు పార్టీ యంత్రాంగంపై 'సర్' అనే అతి పెద్ద కీలక బాధ్యత ఉంది. – అని అన్నారు. 'అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో ఉండాలి. ఓటు నమోదు చేసుకోవడం పౌరుల బాధ్యత అయితే, అవగాహన కల్పించడం రాజకీయ పార్టీల బాధ్యత. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలి. ప్రతి ఓటు మ్యాపింగ్ చేయించాలి– అని దిశానిర్దేశం చేశారు. ప్రతి 20–25 ఏళ్లకోసారి 'సర్' జరుగుతుంది. 2002 ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకుని ప్రస్తుతం ప్రక్రియ కొనసాగుతోంది. జులై 14లోపు రెండు విడతల్లో ఓట్ల మ్యాపింగ్ జరగనున్న నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సమన్వయానికి ఇది తొలి పరీక్ష అవుతుందని చెప్పారు. 'ఎన్నికల సమయంలోనే కాకుండా నిరంతరం కలిసి పని చేయాలి. కూటమి పార్టీలను సమన్వయం చేసుకుంటూ 'సర్'పై యాక్షన్ ప్లాన్ చేయాలి. త్వరలో మూడు పార్టీల కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటవుతుంది.– అని చంద్రబాబు చెప్పారు.'సర్'పై రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి వరకు శిక్షణ ఇస్తాం. 2024 ఎన్నికల్లో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లు పెద్ద ఎత్తున వచ్చి ఓటేయడం వల్లే 164 స్థానాల్లో విజయం సాధించగలిగాం. అని అన్నారు. వైసిపిని పరోక్షంగా ప్రస్తావిస్తూ 'గొడ్డలి పార్టీపై అప్రమత్తంగా ఉండాలి. చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలి..ఓటర్ల జాబితాపైనా ఆ పార్టీతో విషయంలో జాగ్రత్త అవసరం.– అని చెప్పారు. 'అభివృద్ధి, సుపరిపాలన ద్వారానే ఓట్లు వస్తాయి. ప్రజాప్రతినిధుల ప్రవర్తన కూడా విజయాపజయాలను ప్రభావితం చేస్తుంది. కొత్త ఎంఎల్‌ఎలు వన్‌టైం ఎంఎల్‌ఎలుగా మిగిలిపోవద్దు. మెగా డిఎస్‌సిపై తప్పుడు ప్రచారాలను గట్టి వాదనలతో తిప్పికొట్టాలి– అని అన్నారు. సైకిళ్లపై ఇంటింటి ప్రచారం జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాలని చంద్రబాబు చెప్పారు...

రెండేళ్లల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలి. 45 రోజుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టాలి. ఈ ఇంటింటి ప్రచారంలో నేను కూడా పాల్గొంటాను. సైకిళ్ల మీద వెళ్లి ప్రజలను కలవాలి. వీలుంటే ఇ–సైకిళ్లపై ప్రచారం చేపట్టాలి. ప్రధానిగా మోడీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.. నేను నాలుగోసారి సిఎంగా ఉన్నాను. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఈ నెల 21వ తేదీన యోగా డేను అమరావతిలో 25 వేల మందితో నిర్వహిస్తాం. – అని చంద్రబాబు చెప్పారు.

# అమరావతి రైతులకు అండగా ఉంటాం

- లీగల్ ప్యానెల్ ఏర్పాటు చేసి న్యాయపోరాటం చేస్తాం
- అవసరం అయితే భూములు వెనక్కి ఇస్తాం
- మాజీ సిఎం వైఎస్ జగన్

**అమరావతి –ఆంధ్రనాడు, జూన్ 02**

అమరావతి రాజధాని రైతులకు అండగా ఉంటామని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి చెప్పారు. మంగళవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో రాజధాని ప్రాంతానికి చెందిన ఉండవల్లి, పెనుమాక, నిడమర్రు, ఎర్రపాలెం, కుర్రగల్లు గ్రామాలకు చెందిన రైతులు ఆయన్ను కలిశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరావతి రైతుల కోసం పార్టీ తరపున లీగల్ ప్యానెల్ ఏర్పాటు చేస్తామని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అక్కడి రైతుల భూములు కాపాడేందుకు న్యాయ పోరాటం చేస్తామని, రైతుల భూములు బలవంతంగా లాక్కోవడం దారుణమని పేర్కొన్నారు. అమరావతి రైతులకు న్యాయం చేస్తామని, ఇప్పుడు దౌర్జన్యం చేస్తున్న వారందరి పని పడతామని అన్నారు. తప్పు చేస్తున్న ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించాల్సిందేనని అన్నారు. రైతులను సంతోష పెట్టే విధంగా ఉండాలన్నదే వైసిపి అభిమతమని చెప్పారు. ఇప్పటికే రాజధాని పేరుతో 50 వేల ఎకరాలు తీసుకున్నారని, ఇంకా 50 వేల ఎకరాలు అవసరం లేదని, అందుకే మావిగన్ ప్రతిపాదించామని పేర్కొన్నారు. ఇప్పటికే గన్నవరంలో విమానాశ్రయం ఉందని, దానికి దగ్గర్లోనే మరో ఎయిర్‌పోర్టుకు అనుమతి ఇవ్వరని చెప్పారు. పనులు ఇదే మాదిరి జరిగితే మరో 30 ఏళ్ల తరువాత కూడా రాజధాని కనిపించదన్నారు. కనీస మౌలిక వసతుల కల్పన కోసం ఎకరానికి రూ.2 కోట్లు కావాలని 12 ఏళ్ల క్రితమే బ్యాంకులకు నివేదిక ఇచ్చారని తెలిపారు. నిజానికి ఇప్పటికి ఆ రేటు పెరిగిందని, ఈ లెక్కన రోడ్లు, డ్రైనేజీ, నీరు, కరెంటు వీటిన్నింటికే ఎన్నేళ్లు ఎన్ని కోట్లు ఖర్చు చేయాలని ప్రశ్నించారు. కొండవీటి వాగుపై ఎత్తిపోతల పథకం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. వైసిపిది రైతు పక్షపాత ప్రభుత్వమని, ఇక్కడ రైతులకు నష్టం కలగ కూడదనే మావిగన్‌ను ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.

**అవకాశం ఉంటే భూములు వెనక్కు**

అమరావతి రైతులు ఏం కావాలంటే అది చేస్తామని, బలవంతపు భూ సేకరణ ఉండదని, అవసరం అయితే, భూములు వెనక్కి ఇస్తామని జగన్ తెలిపారు. రైతుల పోరాటంలో వైసిపి న్యాయ విభాగం కూడా పాలు పంచుకుంటుందన్నారు. ఇప్పుడు చేయగలిగింది న్యాయ పోరాటం మాత్రమేనని అన్నారు. మూడేళ్ల తర్వాత వైసిపి ప్రభుత్వం ఏర్పడితే, రైతులకు పూర్తి న్యాయం చేస్తామని చెప్పారు. రైతులు భూమి ఇవ్వకపోతే, ప్లాట్లు కేటాయించి రిజిస్ట్రేషన్ చేయడం, కాలువ తవ్వడం, రోడ్లు వేయడం, తోడిన నీరు పంపింగ్ చేయడం, దగ్గర్లో రిజర్వాయర్లు ఉంటే, గండి కొట్టి, నీరు పారేలా చేయడం దారుణమని తెలిపారు. అలా దౌర్జన్యం చేసే వారికి శిక్ష పడేలా చేస్తామని వివరించారు. ఇప్పుడు తప్పు చేస్తున్న ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించేలా చేస్తామని జగన్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు డాక్టర్ గాదె గంగాధరనాయుడు (కన్నారావునాయుడు) మాట్లాడుతూ ఉండవల్లిలో భూసమీకరణలో 1100 ఎకరాలు కావాలనుకుంటే ఇచ్చింది 250 ఎకరాలు మాత్రమే. అందులో రైతులు ఇచ్చింది 70 నుంచి 80 ఎకరాలు మాత్రమే. అక్కడ పారిశ్రామికవేత్తలు ఇచ్చిందే ఎక్కువని తెలిపారు. కరకట్టను విస్తరించుకోవచ్చని తెలిపారు. మున్నంగి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఉండవల్లి గ్రామాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కొండవీటి వాగుకు ఎత్తిపోతల పథకాలు పెట్టారు. వరద వచ్చినప్పుడు ఇటు కొండవీటి వాగులోనూ, అటు కృష్ణానదిలోనూ వరద దాదాపుగా ఉంటుంది. అలాంటప్పుడు నీటిని ఎలా తొలగించగలరో అర్థం కావడం లేదని తెలిపారు. వైసిపి మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ తాడేపల్లి హైవేకు కూడా చాలా దగ్గరగా ఉంటుంది. ఎలాగైనా ఇక్కడ భూములు తీసుకుని, తనకు సంబంధించిన వారికి ఈ విలువైన భూముల్లో ప్లాట్లు ఇవ్వాలన్నది ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పెనుమాకకు చెందిన కళ్లం శ్రీకాంత్‌రెడ్డి, మేకా శివారెడ్డి, కొర్రప్రోలు జగదీశ్వర్‌రెడ్డి, గుంటక నరేష్‌రెడ్డి, మేకా వెంకటరెడ్డి, ఎర్రబాలెం గ్రామరైతు శంకర్రావు, సందీప్, నేలపాడుకు చెందిన అశోక్, నిడమర్రు రైతు జంగా నాగిరెడ్డి తదితరులు మాట్లాడారు.

# జనసేన సభ నిర్వహణ పిటిషన్ తిరస్కరణ

(మొదటిపేజీ తరువాయి)
చూపుతూ అనుమతి నిరాకరించారు. దీంతో పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రాంప్రసాద్ హైకోర్టును ఆశ్రయించారు. సుమారు రెండు వేల మంది కార్యకర్తలు హాజరయ్యే ఈ సమావేశానికి పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా హాజరుకానున్నట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు హైకోర్టు రిజిస్ట్రీ నిరాకరించింది.
?పంచాయతీ భవనానికి 'రాజిరెడ్డి భవన్' పేరు పెట్టండి రాష్ట్ర సర్కార్‌ను ఆదేశించిన హైకోర్టు
సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ భవనానికి 'రాజిరెడ్డి భవన్'గా నామకరణం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గ్రామ పంచాయతీ కార్యాలయంపై 'రాజిరెడ్డి భవన్' అని స్పష్టంగా కనిపించేలా బోర్డు ఏర్పాటు చేసి నాలుగు వారాల్లో ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, గ్రామ పంచాయతీ అధికారులకు జస్టిస్ నగేశ్ భీమపాక ఉత్తర్వులు జారీ చేశారు. తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి గ్రామాభి వృద్ధికి విశేష సేవలు అందించారనీ, ఆయన పేరును గ్రామ పంచాయతీ భవనానికి పెట్టాలని గ్రామ పంచాయతీ 2017లో ఏకగ్రీవంగా తీర్మానించింది. అనంతరం ప్రభుత్వం 2020 ఫిబ్రవరి 24న జీవో నెం.96 జారీ చేసినప్పటికీ అధికారులు అమలు చేయలేదని ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు రామవరం మాధవిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు పరిశీలించిన న్యాయస్థానం, జీవో 96 ఇప్పటికీ అమల్లోనే ఉందనీ, ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయడం అధికారుల బాధ్యతేనని స్పష్టం చేసింది.

**హైకోర్టులో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం హైకోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. పోలీసు వందనాన్ని స్వీకరించిన అనంతరం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి. శ్యాం కోషి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, న్యాయవాదులు, కోర్టు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**- జూలై 31 వరకు నామినేషన్ల స్వీకరణ**
**- ప్రతిభ కనబరిచిన బాలలకు జాతీయ స్థాయి గుర్తింపు**

**తిరుపతి కలెక్టరేట్ – ఆంధ్రనాడు, జూన్ 2 :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ (పీఎంఆర్‌బీపీ)–2027కు అర్హులైన బాలబాలికల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు, నామినేషన్లను ఆహ్వానిస్తున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. ధైర్యసాహసాలు, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, క్రీడలు, కళలు–సంస్కృతి, ఆవిష్కరణలు, విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత తదితర రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఈ పురస్కారం ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. 2026 జూలై 31 నాటికి 5 సంవత్సరాలు పూర్తి చేసి, 18 సంవత్సరాలు మించని భారతీయ పౌరులు ఈ పురస్కారానికి అర్హులని తెలిపారు. దరఖాస్తులు, నామినేషన్ల సమర్పణకు జూలై 31 వరకు గడువు ఉందన్నారు. బాలబాలికలు స్వయంగా దరఖాస్తు చేసుకోవచ్చని, అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు కూడా నామినేట్ చేయవచ్చని వెల్లడించారు. అర్హులైన వారు కేంద్ర ప్రభుత్వ అవార్డుల పోర్టల్ https://awards.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో సూచించారు.

# పశు సంపదతో గ్రామాభివృద్ధి బుక్‌లెట్ విడుదల

**- ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు**



**తిరుపతి కలెక్టరేట్ – ఆంధ్రనాడు, జూలై 2:** గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపద అభివృద్ధి ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం, గ్రామాల ఆర్థిక ప్రగతికి దోహదపడే లక్ష్యంతో రూపొందించిన 'పశు సంపదతో గ్రామ సంపద పెంపు' బుక్‌లెట్‌ను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమ, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం వంటి రంగాలను ప్రోత్సహించడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. పశుసంపద అభివృద్ధి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు రైతు కుటుంబాల జీవనోపాధి మెరుగుదలకు దోహదపడుతుందన్నారు. పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న పథకాలు, ఆధునిక పశుపోషణ పద్ధతులు, రైతులకు అందుబాటులో ఉన్న సేవలు, సాంకేతిక సూచనలపై అవగాహన కల్పించే విధంగా ఈ బుక్‌లెట్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపద పెంపకాన్ని మరింత ప్రోత్సహించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా దేవాలయాల్లో పొంగళ్ళు



**పెద్దపంజాణి, ఆంధ్రనాడు, జూన్ 02 :** మండలంలోని బసవరాజుకండ్రిగలో నెలకొన్న గ్రామ దేవతలకు మంగళవారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా గంగజాతర అనంతరం ఈ గ్రామంలో గ్రామదేవతలకు పొంగళ్ళు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఉదయం నుండి గ్రామంలోని అన్ని దేవాలయాల వద్ద మహిళలు నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రేణిగుంట బస్టాండ్ లో ప్రయాణికులు అవగాహన



**రేణిగుంట – ఆంధ్రనాడు, జూన్ 2:** రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో రేణిగుంట అర్బన్ పోలీస్ అధికారులు ప్రయాణికులకు మంగళవారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జయచంద్ర మాట్లాడుతూ ప్రయాణికులు వాహనాల్లో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా మహిళా ప్రయాణికులు బంగారు నగల విషయంలో జాగ్రత్త పడాలని ఆయన హెచ్చరించారు. బస్సులో ప్రయాణించే సమయంలో దొంగలు అనేక రకాలుగా ప్రయాణికులకు మోసం చేస్తున్నారని హెచ్చరించారు. తమ వస్తువులను జాగ్రత్తగా తమ గమ్య స్థానాలకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ ఫ్రీ తిరుపతికి అడుగులు

**- గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ**
**- జిల్లా వ్యాప్తంగా మెగా టెస్టింగ్‌లు నిర్వహిస్తున్న తిరుపతి పోలీసులు**
**- మత్తుకు దూరంగా ఉండాలని ఎస్పీ సుబ్బరాయుడు పిలుపు**




**తిరుపతి కలెక్టరేట్ – ఆంధ్రనాడు, జూన్ 2 :** తిరుపతి జిల్లాను 'డ్రగ్ ఫ్రీ తిరుపతి' భాగంగా, గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం, సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పర్యవేక్షణలో నిర్వహిస్తోంది. ప్రతి సబ్ డివిజన్ పరిధిలో డీఎస్పీల ఆధ్వర్యంలో అనుమానిత ప్రాంతాలు, పరిశ్రమలు, కార్మికుల సమూహాలు తదితర ప్రాంతాల్లో గంజాయి పరీక్షలు నిర్వహిస్తూ వినియోగదారులను గుర్తిస్తున్నారు. గంజాయి పరీక్షల్లో పాజిటివ్‌గా గుర్తించిన వారికి చట్టపరమైన చర్యలతో పాటు కౌన్సిలింగ్ కూడా నిర్వహిస్తున్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ వారిలో మార్పు తీసుకురావడానికి పోలీసులు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలోని తొట్టంబేడు పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని కజారియా ఫ్యాక్టరీ, వి–ఫార్మ్ పరిశ్రమల కార్మికులకు మెగా గంజాయి టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ పర్యవేక్షణలో ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పరీక్షలు నిర్వహించి మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు, యువత, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు. "మత్తుకు దూరంగా ఉండండి – భవిష్యత్తును కాపాడుకోండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1972 (ఈగల్) లేదా 112కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే "డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా" లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలమని ఆయన పేర్కొన్నారు.



# అలిపిరిలో తాత్కాలిక దుకాణాల తొలగింపు

**- భక్తుల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యమే లక్ష్యం**
**- దుకాణాలు కోల్పోయిన అర్హులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తాం**
**- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి కలెక్టరేట్ – ఆంధ్రనాడు, జూన్ 2 :** తిరుమల నడకదారి అయిన అలిపిరి ప్రాంతంలో తాత్కాలిక దుకాణాల తొలగింపుతో ఉపాధి కోల్పోయిన దుకాణదారులు మంగళవారం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్‌ను కలిసి తమ సమస్యలను వివరించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచం నలుమూలల నుంచి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వస్తున్నారని, తిరుమలకు ప్రధాన ప్రవేశ ద్వారమైన అలిపిరి ప్రాంతంలో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో పాటు రహదారి పక్కన పెద్ద సంఖ్యలో తాత్కాలిక దుకాణాలు ఏర్పాటవడం వల్ల భక్తుల రాకపోకలు, వాహనాల సంచారానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తుల కోసం ఏర్పాటు చేసిన లగేజీ కౌంటర్ కారణంగా కూడా ఈ ప్రాంతంలో రద్దీ మరింత పెరిగిందన్నారు. భారతీయ విద్యాభవన్, సైన్స్ సెంటర్, వేదిక్ యూనివర్సిటీ, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఎన్‌సీసీ అకాడమీ, అరవింద్ కంటి ఆసుపత్రి, టాటా క్యాన్సర్ ఆసుపత్రి, జూపార్క్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో వాహనాల రాకపోకలు అధికంగా ఉండి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. అలిపిరి పరిసర ప్రాంతాలు అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉండటంతో వన్యప్రాణుల సంచారం పెరిగిందని, ఇటీవల చిరుతపులులు ఎస్.వి. యూనివర్సిటీ పరిసరాల్లోకి రావడం ఆందోళన కలిగించే అంశమని చెప్పారు. భక్తులు, వాహనదారులు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అటవీ, పోలీసు, నగరపాలక సంస్థ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా చర్చించి తాత్కాలిక దుకాణాలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అయితే దుకాణాల తొలగింపుతో ఉపాధి కోల్పోయిన వారిలో అర్హులైన వారికి ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుందని హామీ ఇచ్చారు. బాధితుల సమస్యలను సానుభూతితో పరిశీలించి సాధ్యమైనంత మేరకు న్యాయం చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పనుల్లో పురోగతే లక్ష్యం

**- మౌలిక వసతుల ప్రాజెక్టులపై కలెక్టర్ సమీక్ష**
**- రైల్వే, జాతీయ రహదారి ప్రాజెక్టులు వేగవంతం చేయాలి**
**- భూసేకరణ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**
**- పీజీఆర్ఎస్, రీ-సర్వే, 22ఏ కేసులను తొలి ప్రాధాన్యంతో పరిష్కరించాలి**
**- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి కలెక్టరేట్ – ఆంధ్రనాడు, జూన్ 2 :** జిల్లాలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణాలు, భూసేకరణ పనుల్లో పురోగతే లక్ష్యంగా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. అలాగే రెవెన్యూ పీజీఆర్ఎస్, రీ–సర్వే, 22ఏ నిషేధిత జాబితా కేసులు, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలీకరణ, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ వంటి అంశాలను మొదటి ప్రాధాన్యంతో పరిష్కరించాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించారు. శ్రీ సిటీ ఫేజ్–2, ఎల్‌జీ ఫేజ్–2, స్పేస్ సిటీ, నాయుడుపేట ఫేజ్–2, వానెల్లూరు, పాగలి, రాయల్ ఎన్‌ఫీల్డ్, దుగ్గరాజపట్నం, కృష్ణపట్నం పోర్టు తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, నిర్మాణ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కోర్టు కేసులు, వెబ్‌ల్యాండ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నడికుడి–శ్రీకాళహస్తి, ఏర్పేడు–పూడి, గూడూరు–రేణిగుంట, తిరుపతి–కాట్పాడి తదితర రైల్వే మార్గాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. జాతీయ రహదారుల విస్తరణ, వైజాగ్–చెన్నై కారిడార్ పైప్ లైన్, సాగరమాల కింద చేపడుతున్న రహదారి నిర్మాణ ప నులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికా రులకు సూచించారు. ఎయిర్‌పోర్టు,



కరకంబాడి, తిమ్మా జికండ్రిగ తదితర ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న భూ స మస్యలను పరిష్కరించాలని ఆర్డీవోలను ఆదేశించారు. రె వెన్యూ పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన ప్రజా ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, రీ–సర్వే కార్యక్రమా న్ని నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. 22 ఏ నిషేధిత జాబితాలో ఉన్న కేసులను క్షుణ్ణంగా పరిశీ లించి అర్హులైన వారికి న్యాయం చేయాలని సూచించారు. మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలీకరణను వేగవంతం చేసి భూ రికార్డులను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అర్హులైన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీని వేగవంతం చేసి, ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, ఏపీఐఐసీ ప్రతినిధులు, తహసీల్దార్లు, భూసేకరణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా

**- ఐటీఐ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు**

**తిరుపతి కలెక్టరేట్ – ఆంధ్రనాడు, జూన్ 2 :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'స్కిల్ ఇండియా–మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా ప్రధాని జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా ఈ నెల 8న తిరుపతి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ) ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ తిరుపతి ప్రధానాధికారి, మేళా కన్వీనర్ పి. గణేష్ తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ మేళా స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో శిక్షణ పూర్తి చేసి ఉత్తీర్ణులైన విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. తిరుపతి జిల్లాలోని పలు ప్రతిష్ఠాత్మక పరిశ్రమలు మేళాలో పాల్గొని అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని తెలిపారు. అప్రెంటిస్‌షిప్ విధానం, పరిశ్రమల అవసరాలు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ఐటీఐ విద్యార్థులు, విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం అప్రెంటిస్‌షిప్ అడ్వైజర్ పి. జనార్ధన్‌కు 95337 17170, 94416 47174 నంబర్లలో సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

# రైల్వే పెన్షన్లకు మందుల కొరత

**రేణిగుంట – ఆంధ్రనాడు, జూన్ 2:** రేణిగుంట క్యారేజీ రైల్వే క్యారేజీ రిపేరు వర్క్ షాప్ రైల్వే హాస్పిటల్ లో పెంచనలకు సరఫరా చేస్తున్న మందులు కొరతగా ఉందని రైల్వే పెన్షనర్ అసోసియేషన్ అడ్వైజర్ మనోహరం ఆరోపించారు. అసోసియేషన్ అడ్వైసర్ మనోహరం మాట్లాడుతూ పెన్షనర్స్ నెలవారీ మందులకు వెళ్ళవలసి వచ్చినప్పుడు డాక్టర్ మందులు వ్రాసి ఇచ్చిన ఫార్మసి వద్ద కు వెళ్ళగానే మందులేవు అని వెనుకకు పంపిస్తున్నారు అని ఆయన ఆరోపించారు. వివిధ పలుదూర ప్రాంతాల నుంచి వచ్చే రైల్వే పెన్షనర్లు చాలా ఇబ్బందులు పడ్తున్న విషయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని ఆయన విమర్శించారు. మాత్రలు స్టోర్‌లో ఉండికూడా పేషెంట్స్కు అందక అసౌకర్యం కల్పిస్తన్న వాటిని వెంటనే అరికట్టాలి అని కోరినారు. రిఫరల్ లెటర్స్ పేపర్లెస్స్ చెయ్యాలి, సుగర్ పేషెంట్స్‌కి బి12, ప్రెగబాలిన్ వంటి మెడిసిన్స్ అందుబాటులో ఉండేటట్లు చూడవలెనని కోరినారు.

# వార్షిక ఆర్థిక లక్ష్య సాధనకు ముందస్తు కార్యాచరణ అవసరం



**చంద్రగిరి – ఆంధ్ర నాడు, జూన్ 2 :** డ్వాక్రా సంఘాల మహిళలకు వార్షిక ఆర్థిక లక్ష సాధనకు ముందస్తు కార్యాచరణ ఎంతో అవసరమని తిరుపతి జిల్లా డిఆర్డిఏ పిడి టిఎన్ శోభన్ బాబు అన్నారు. చంద్రగిరి మండలంలోని మహిళా సమాఖ్య లీడర్లకు వార్షిక ఆర్థిక కార్యచరణ ప్రణాళిక అనే అంశంపై మూడు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని చంద్రగిరి వెలుగు కార్యాలయంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శోభన్ బాబు మాట్లాడుతూ డ్వాక్రా సంఘం మహిళలు ఆర్ధికసాధికారత సాధించాలని సూచించారు. ఒక సంవత్సరం కాలంలో చంద్రగిరి మండలాన్ని మోడల్ మండలంగా తయారు చేయాలని ఆయన కోరారు. విద్య, ఆరోగ్యం, సేంద్రీయ వ్యవసాయం, జీవనోపాధుల ఏర్పాటు, సామర్ధ్యాల పెంపు తదితర అంశాల్లో లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామిక వేత్తను ప్రోత్సహించాలన్నారు. సెర్ప్ కార్యాలయం విజయవాడ నుంచి డిపియంలు శోభారాణి, వందన, ఏడు జిల్లాలకు చెందిన డిపియంలు, ఏపియంలు, సిసిలు, చంద్రగిరి మండలం లోని 60 వీవోలకు చెందిన గ్రామసమాఖ్య లీడర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై అవగాహనా కార్యక్రమం

**మీభద్రత మాబాధ్యత - యర్రావారిపాలెం ఎస్ ఐ విశ్వనాథ్ లోకేష్**



**యర్రావారిపాలెం, జూన్ 2, ఆంధ్రనాడు:** యర్రావారిపాలెం మండలం లోని భాకరాపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో తిరుపతి శక్తి టీం సహకారంతో మండల వెలుగు కార్యాలయం నందు మహిళల భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రత్యేకంగా అమ్మాయిల కోసం నిర్వహించబడింది. "మీ భద్రత – మా బాధ్యత" అనే శక్తివంతమైన సందేశం తో ఈ సదస్సు ఎంతో ప్రయోజనకరంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి భాకరాపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు తమ ప్రసంగాలలో ముఖ్యమైన అంశాలను వివరించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వీయ నియంత్రణ, భయాన్ని జయించడం, ఆత్మ విశ్వాసం పెంపు, మహిళల సాధికారిత మరియు ధ్యానం, పుస్తక పఠనం వంటి మంచి అలవాట్ల ప్రాముఖ్యతను వివరించారు. తిరుమలరాజు మహిళా భద్రత పై అవగాహన కల్పిస్తూ 181, 112 అత్యవసర నెంబర్లు, శక్తి యాప్ వినియోగం, సోషల్ మీడియా జాగ్రత్తలు మరియు సైబర్ నేరాలపై అప్రమత్తత గురించి తెలియజేశారు. ఎర్రావారిపాలెం సీసీ హింసకు వ్యతిరేకంగా మౌనం పాటించ కూడదని స్వరం వినిపించాలని, వ్యక్తిగత పరిమితులు పెట్టుకోవడం, లేదు అని చెప్పడం, భావోద్వేగ సమతుల్యతలను కాపాడుకోవడం వంటి అంశాలను ప్రోత్సహించారు. భాకరాపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ దేశ అభివృద్ధి, మహిళలు మరియు పురుషుల అభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది అని చెబుతూ మహిళలపై జరుగుతున్న నేరాలపై, ఆత్మహత్య నివారణ లపై మరియు మానసిక బలం పెంపొదించుకొనే మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సు మహిళలలో భద్రత అవగాహన, ఆత్మవిశ్వాసం మరియు సమాజం పట్ల బాధ్యతను పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మండలంలో గల వివిధ పంచాయతీలకు సంబంధించిన సంగమిత్రాలు, యర్రావారిపాలెం ఎస్ ఐ విశ్వనాథ్ లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# నవచేతనతో చిన్నారుల వికాసానికి బాట - నవచేతనతో నవభవితం

**- 0-3 ఏళ్ల పిల్లల మెదడు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**
**- ఏఐ ఆధారిత స్క్రీనింగ్‌తో ఎదుగుదల లోపాల గుర్తింపు**




**తిరుపతి కలెక్టరేట్ – ఆంధ్రనాడు, జూన్ 2:** చిన్నారుల మానసిక, శారీరక వికాసాన్ని ప్రారంభ దశలోనే అంచనా వేసి అవసరమైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'నవచేతన' కార్యక్రమాన్ని జిల్లాలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. 0 నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లల ప్రారంభ మెదడు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్‌లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏఐ ఎనేబుల్డ్ ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ (ఈసీడీ) స్క్రీనింగ్ ఫర్ 0–6 ఇయర్స్ చిల్డ్రన్" అంశంపై రెండు రోజుల జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. గోపాల్ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల మెదడు అభివృద్ధిలో 80 శాతం తొలి ఏడాదిలోనే, 90 నుంచి 95 శాతం వరకు రెండేళ్ల వయస్సు వచ్చేలోపు పూర్తవుతుందని తెలిపారు. ఈ కీలక దశలో అభివృద్ధి



లోపాలను గుర్తించి సకాలంలో జోక్యం చేసుకుంటే పిల్లల భవిష్యత్తును మరింత మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే స్క్రీనింగ్ ప్రక్రియను సాంకేతిక పరిజ్ఞానంతో మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక యాప్, ఆన్‌లైన్ ట్రాకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. స్క్రీనింగ్‌లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన చిన్నారులను జిల్లా ప్రారంభ జోక్య కేంద్రాలకు (డీఈఐసీ) రిఫర్ చేసి అవసరమైన వైద్య, అభివృద్ధి సేవలు అందిస్తామని చెప్పారు. తల్లిదండ్రులకు విషయాన్ని సున్నితంగా వివరించి, పిల్లల ఎదుగుదలకు అవసరమైన సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నారుల జీవితంలో తొలి 1000 రోజులు అత్యంత కీలకమని అన్నారు. ఈ సమయంలోనే అభివృద్ధి లోపాలను గుర్తించి తగిన చర్యలు చేపట్టేందుకు 'నవచేతన' కార్యక్రమం ఉపయోగపడుతుందని, ఇప్పటికే పైలట్ ప్రాతిపదికన అమలు చేసిన కేంద్రాల్లో మంచి ఫలితాలు లభించినట్లు వెల్లడించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వసంత బాయి మాట్లాడుతూ, 0 నుంచి 6 సంవత్సరాల పిల్లల శారీరక, మానసిక అభివృద్ధిని కచ్చితంగా అంచనా వేయడంలో ఏఐ ఆధారిత సాంకేతికత కీలకంగా మారుతుందని తెలిపారు. అభివృద్ధి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు చేపట్టేందుకు క్షేత్రస్థాయి సిబ్బందికి ఈ శిక్షణ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.



# అవగాహన కార్యక్రమంలో టాటా ట్రస్ట్ క్యాన్సర్ వైద్యులు వెంకయ్య బాబు

**సత్యవేడు – ఆంధ్రనాడు, జూన్ 02:** క్యాన్సర్ వ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే నయం చేయవచ్చునని తిరుపతి టాటా ట్రస్ట్ క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు వెంకయ్యబాబు చెప్పారు. మంగళవారం సత్యవేడు మండలం దాసుకుప్పం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో క్యాన్సర్ వ్యాధి నిర్మూలన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వెంకటేశ్వర క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, టాటా ట్రస్ట్ సంయుక్తంగా వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్. వెంకయ్యబాబు మాట్లాడుతూ శరీరంలోని కణాలు అసాధారణంగా, అనియంత్రితంగా పెరిగి ఇతర భాగాలకు వ్యాపించడాన్ని క్యాన్సర్ అంటారన్నారు. దీనివల్ల కణితి (ట్యూమర్) ఏర్పడి ఇది శరీరంలోని ఏ అవయవానికైనా సోకవచ్చు అన్నారు. పొగాకు, ధూమపానం,



ఆల్కహాల్ అలవాటు హానికరమైన రసాయనాలు, రేడియేషన్‌కు గురికావడం వల్ల క్యాన్సర్ సోకుతుందన్నారు. శరీరంలో ఎక్కడైనా గడ్డలు లేదా వాపులు ఉండటం, దీర్ఘకాలిక దగ్గు, గొంతు నొప్పి లేదా మింగడంలో ఇబ్బంది ఉంటే క్యాన్సర్ లక్షణాలుగా ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, పోషకాహారం తీసుకోవడం ద్వారా క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చు అని పేర్కొన్నారు. ప్రధానంగా కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఇమ్యునోథెరపీ, శస్త్రచికిత్స (ఆపరేషన్) వాటి చికిత్సల ద్వారా క్యాన్సర్ ముప్పు నుంచి బయట పడే అవకాశాలున్నారు. తదనంతరం 50 మందికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ క్రిస్టల్ డాస్, హర్షవర్ధన్, ఎంపీహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్ మురళి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రెడ్డి కుమారి, స్టాఫ్ నర్స్ మెహతాజ్ దాసుకుప్పం పిహెచ్‌సీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుచికరమైన వంటల తయారీకి ప్రత్యేక అవగాహన అవసరం

**చంద్రగిరి – ఆంధ్రనాడు, జూన్ 2 :** రుచికరమైన వంటల తయారీకి ప్రత్యేక అనుభవంతో కూడిన అవగాహన ఎంతో అవసరమని మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ అన్నారు. చంద్రగిరి శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మికులకు బలవర్ధకమైన ఆహారంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా కుక్ కమ్ హెల్పర్స్‌కు పోషకాహారం యొక్క ప్రాముఖ్యత, బలవర్ధకమైన ఆహార పదార్థాల వినియోగం మరియు వాటి ద్వారా లభించే ఆరోగ్య ప్రయోజనాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా వంటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మధ్యాహ్నం భోజన కార్మికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం వివిధ రకాల పోషకాహార వంటకాలను తయారుచేసి ప్రదర్శించారు. వీటిలో వెజిటబుల్ బిర్యానీ, పులిహోర, బెల్లం పొంగలి, కోడిగుడ్డు పులుసు మరియు వివిధ రకాల చట్నీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదే



విధంగా ఫోర్టిఫైడ్ బియ్యం, ఫోర్టిఫైడ్ ధాన్యాలు, ఫోర్టిఫైడ్ నూనె, ఫోర్టిఫైడ్ పాలు వంటి బలవర్ధకమైన ఆహార పదార్థాల గురించి వివరించడమైనది. అదేవిధంగా ప్యాకెట్లపై ఉండే "+రఫ్" లోగో ద్వారా ఫోర్టిఫైడ్ ఆహారాలను ఎలా గుర్తించాలో, వాటిని సరైన పద్ధతిలో వండడం ద్వారా పోషక విలువలు కోల్పోకుండా ఎలా వినియోగించాలో వివరించారు. శిక్షణలో భాగంగా ఫోర్టిఫికేషన్ ద్వారా అందే సూక్ష్మ పోషకాల ప్రాధాన్యతను కూడా వివరించారు. విటమిన్–ఎ కంటి ఆరోగ్యానికి, ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ రక్తహీనత నివారణకు, అయోడిన్ థైరాయిడ్ సంబంధిత సమస్యల నివారణకు, విటమిన్–డి ఎముకల బలానికి మరియు శరీర ఎదుగుదలకు ఎంతగానో దోహదపడతాయని తెలియజేశారు. వంటల పోటీలో తయారుచేసిన వివిధ రకాల పోషకాహార వంటకాలను అనంతరం అందరూ కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా పోషకాహారంతో కూడిన వంటకాల రుచి, నాణ్యత మరియు పోషక విలువలపై చర్చించడమైనది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె. భాస్కర్, సీఆర్పీలు, పాఠశాల సిబ్బంది మరియు విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ తరపున జంపాల రామకృష్ణ పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న కుక్ కమ్ హెల్పర్స్‌ను అభినందిస్తూ, పాఠశాల విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారందరికీ భోజన వసతి కల్పించారు.

# అంగన్వాడి నియామక పత్రాలు పంపిణీ

**నాగలాపురం – ఆంధ్రనాడు, జూన్ 02:** అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని వడ్డించాలని నాగలాపురం తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు టీజేపీ ప్రణీత్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక భారత్ గ్యాస్ కార్యాలయం ఆవరణంలో నూతనంగా నియమితులైన అంగన్వాడీ కార్యకర్తలకు, సహాయకులకు టిడిపి నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి సూచనల మేరకు మండల అధ్యక్షుడు టీజేబి ప్రణీత్ రెడ్డి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా టీజేబి ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యకరంగా ఎదుగుదల కోసం ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా బలవర్ధకమైన ఆహారాన్ని పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే అంగన్వాడి కేంద్రానికి వస్తున్న పిల్లలకు రుచికరమైన ఆహారాన్ని అందించే బాధ్యత అంగన్వాడి సహాయకులపై ఉన్నట్టు గుర్తు చేశారు. కొత్తగా నియమితులైన సహాయకులు వారి వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించాలన్నారు. అమలు చేస్తున్న వివిధ పథకాలను కూడా క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కూడా అంగన్వాడి కార్యకర్తలపై ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు చేపట్టిందన్నారు. అయితే అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న పిల్లల్లో క్రమశిక్షణ పెంపొందించాలన్నారు. ప్రాథమిక స్థాయి విద్యాభ్యాసం అడ్మిట్ అయ్యే సమయానికి అక్షరాలను నేర్పించి వారిలో విద్యాభ్యాసం పట్ల ఆసక్తి పెరిగేటట్టు చూడాలన్నారు. అంగన్వాడి సహాయకులు నిబద్ధతతో పనిచేస్తూ ఆదర్శవంతమైన అంగన్వాడీ కేంద్రంగా గుర్తింపు తీసుకురావాలన్నారు. అయితే క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్య తలెత్తినట్లయితే మండల అధ్యక్షుడు టీజేబి ప్రణీత్ రెడ్డి, సంబంధిత సూపర్వైజర్లకు, ప్రాజెక్టు సిడిపిఓకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా అంగన్వాడి సహాయకులుకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నరేంద్ర రెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# టీబీ ఓడిపోతుంది... దేశం గెలుస్తుంది

**- జిల్లా టీబీ అధికారి డాక్టర్ రాధిక**



**వాయల్పాడు, పీలేరు – ఆంధ్రానాడు, జూన్ 2:** "టీబీ ఓడిపోతుంది... దేశం గెలుస్తుంది" అని జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ రాధిక పేర్కొన్నారు. మంగళవారం ఆశా డే సందర్భంగా చింతపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ప్రజలకు క్షయవ్యాధిపై విస్తృత అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలోనే క్షయవ్యాధి బాధితులు అధికంగా ఉన్నారని తెలిపారు. టీబీ వ్యాధి గాలి ద్వారా, తుంపరల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని చెప్పారు. రెండు వారాలకు పైగా దగ్గు, ఛాతినొప్పి, ఆయాసం, బరువు తగ్గడం, కఫంలో రక్తం పడటం, రాత్రిపూట జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కఫ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు ఉచితంగా మందులు అందజేస్తున్నామని, అలాగే ప్రధానమంత్రి పోషణ్ యోజన పథకం కింద పౌష్టికాహారం కోసం నెలకు రూ.1,000 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. టీబీ రోగుల కుటుంబ సభ్యులు ఏఎన్ఎంల ద్వారా పరీక్షలు చేయించుకోవాలని, పాజిటివ్‌గా తేలితే భవిష్యత్తులో వ్యాధి రాకుండా మూడు నెలలపాటు నివారణ మందులు వాడాలని సూచించారు. టీబీ రోగులకు పౌష్టికాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. గ్రామాలకు వచ్చే 104 వైద్య వాహనాల ద్వారా ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి, వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ జులేఖ బేగం, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, సీహెచ్‌వో అరుణ, డీపీసీ నాగిరెడ్డి, ఎస్టీఎస్ నాగిరెడ్డి, ఎంపీహెచ్ఈఓ సుధాకర్ రాజు, భూపతి, సీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెన్నుపోటు పాలనపై పోరుబాట గోడపత్రిక ఆవిష్కరణ



**తిరుపతి, ఆంధ్రనాడు, జూన్ 2 :** తిరుపతిలో రెండేళ్ల చంద్రబాబు వెన్నుపోటు పాలనపై "పోరు బాట" పోస్టర్‌ను ఉమ్మడి తిరుపతి – చిత్తూరు జిల్లాల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ భూమన అభినయ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో 149 మోసపూరిత హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రెండేళ్లు గడిచినా వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ నెల 4వ తేదీ నుండి 12వ తేదీ వరకు చంద్ర బాబు ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపా రు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మాజీ మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్సార్సీపీ టౌన్ అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం

**- ప్రతిభావంతుల విద్యార్థులకు ప్రణీత్ ఫౌండేషన్ ప్రోత్సాహం**

**- ఉచిత ఇంటర్ విద్య, ఐఐటీ-జేఈఈ కోచింగ్‌కు సహాయం**




**తిరుచానూరు – ఆంధ్రనాడు, జూన్ 2 :** ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రణీత్ ఫౌండేషన్ చేయూతనందించింది. ఈ సందర్భంగా ప్రణీత్ ఫౌండేషన్ చైర్మన్, ఎడిఫై విద్యాసంస్థల అధినేత ప్రణీత్ కనుమూరి మాట్లాడుతూ, విద్యార్థుల విజయమే సమాజ ప్రగతికి పునాది అని ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో 2025–26 విద్యా సంవత్సరానికి ఎంపికైన ప్రతిభావంతులైన విద్యార్థులను ఫౌండేషన్ సత్కరించి, వారి ఉన్నత విద్యాభ్యాసానికి ప్రణీత్ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా అర్హత సాధించిన విద్యా ర్థులకు సంస్కృతి జూనియర్ కళాశాలలో ఐఐటీ–జేఈఈ కోచింగ్‌తో కూడిన 100 శాతం ఉచిత ఇంటర్మీడియట్ విద్యను స్కాలర్‌షిప్ ద్వారా సహాయం అందించారు. అదేవిధంగా విద్యార్థుల భవిష్యత్ ఉన్నత విద్యకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందించనున్నట్లు తెలిపారు. గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి వారికి నాణ్యమైన విద్యను అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. విద్య ద్వారా సామాజిక అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు ఉన్నత లక్ష్యాలను చేరుకునే అవకాశాన్ని కల్పించిన ప్రణీత్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తుల ఆరోగ్య భద్రతే టీటీడీ ప్రధాన లక్ష్యం - టీటీడీ అదనపు ఈవో



**తిరుమల, ఆంధ్రనాడు, జూన్ 2 :** భక్తుల ఆరోగ్యం, ఆహార భద్రతకు టీటీడీ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని ఎస్వీమ్యూజియం ఆడిటోరియంలో మంగళవారం, టీటీడీ ఆరోగ్య శాఖ, ఫస్సై, నెస్లే ఇండియా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆహార భద్రత, పరిశుభ్రతలపై మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ తిరుమలకు ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు విచ్చేస్తున్న నేప థ్యంలో వారికి నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడం టీటీడీ బాధ్యత అని అన్నారు. ఆహార తయారీ, నిల్వ, పంపిణీ ప్రక్రియల్లో పరిశుభ్రత ప్రమాణాలు తప్పని సరిగా పాటించాలని సూచించారు. ఇప్పటికే తిరుమలలో ఆహార భద్రత, పరిశుభ్రతపై పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించినప్పటికీ, వాటిని నిరంతరం కొనసాగించేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో అవసరమని చెప్పారు. టీటీడీ అన్నప్రసాదం లో నాణ్యమైన ఆహార ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తోందన్నారు. అదే రీతిలో తిరుమల లోని వివిధ హోటల్స్ కూడా ఉన్నత ఆహార ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. తిరుమలలో ప్రస్తుతం సుమారు 325 దుకాణాల్లో (స్ట్రీట్ వెండార్స్) ఆహార విక్రయ కార్యకలాపాలు నిర్వహిస్తు న్నారని, వాటలో దాదాపు 1,300 మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. సంస్థల యజమానులు తమ సిబ్బందికి పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. నెస్లే ఇండియా సంస్థ ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వారికి గ్లోవ్స్, ఆప్రాన్, సబ్బులు, టోపీలు తదితర వస్తువులు ఉండే కిట్లను ఉచితంగా అందజేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ఆహార విక్రయ కేంద్రాల్లో మరింత పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ శిక్షణలో ఆహార భద్రతా ప్రమాణాలు, చట్టబద్ధ నిబంధనలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార నిర్వహణ విధానాలపై అవగాహన కల్పించి ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన తిరుమలలో పరిశుభ్రతను మరింత మెరుగు పరచడం, భక్తులకు సురక్షితమైన ఆహారం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అదనపు ఈవో తెలిపా రు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సోమన్నారాయ ణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధారాణి, క్వాలిటీ మేనేజర్ శ్రీ లక్ష్మీనారాయణ రెడ్డి, ఫస్సయ్ ప్రతినిధులు, నెస్లే ఇండియా మేనేజర్ వసీమ్ అహ్మద్, అధికారులు పాల్గొన్నారు.

# డీఎస్సీపై జగన్ తప్పుడు ప్రచారం దుర్మార్గం: ఆర్ఎస్‌యూ అధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి




**తిరుపతి, విద్య, వైద్యం జూన్ 2, (ఆంధ్రనాడు) :** డీఎస్సీ నోటిఫికేషన్ విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ – ఆర్ఎస్‌యూ జాతీయ అధ్యక్షుడు వి. రవిశంకర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం తిరుపతి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆర్ఎస్‌యూ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ యువత జీవితాలకు సంబంధించిన డీఎస్సీ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం సరికాదన్నారు. కోచింగ్ సెంటర్లలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది అభ్యర్థుల్లో అయోమయం సృష్టించేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వ హయాంలో డీఎస్సీ నిర్వహిస్తారని లక్షల మంది అభ్యర్థులు ఎదురుచూశారని, కానీ పరీక్ష పెట్టలేదని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2025లో డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించి 16,400 పోస్టులకు ఉపాధ్యాయ నియామకాలు ఇచ్చిందని తెలిపారు. నియామకాలు జరిగి ఏడాది అవుతుంటే ఇప్పుడు తప్పుడు ప్రచారం చేయడం రాజకీయ స్వార్థమని విమర్శించారు. 2022 పోలీస్ కానిస్టేబుల్, గ్రూప్–2 నోటిఫికేషన్లు వైసీపీ హయాంలో ఇచ్చి భర్తీ చేయకుండా వదిలేస్తే, కూటమి ప్రభుత్వం వాటిని భర్తీ చేసిందని చెప్పారు. వాటిని చూసి ఓర్వలేకే జగన్ విద్యారంగంపై విషం చిమ్ముతూ నిరుద్యోగుల జీవితాలను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. పద్ధతి మార్చుకోకపోతే 2029లో నిరుద్యోగులు, యువత మరోసారి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసనలో ఆర్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఉపాధ్యక్షుడు రఘురాం రెడ్డి, సహాయ కార్యదర్శి నరేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు శ్రీకాంత్, సూర్య, నూకరాజు, నరేష్ కుమార్, అవినాష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాతయ్యగుంట గంగమ్మకు భక్తుల మరు పొంగళ్ళు

**- వేషధారణలతో ఆకట్టుకున్న కళాకారులు**



**తిరుపతి, ఆంధ్రనాడు, జూన్ 2:** తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మూడవ మంగళవారం నిర్వహించిన "మరు పొంగళ్ళు" కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో వైభవంగా జరిగింది. తిరుపతి ప్రజల ఆరాధ్య దైవమైన గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన భక్తులు పొంగళ్ళు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. గంగమ్మ జాతర ముగిసిన అనంతరం ఐదు మంగళవారాల పాటు మరు పొంగళ్ళు నిర్వహించే సంప్రదాయం లో భాగంగా ఈ మూడవ వారపు కార్యక్ర మానికి భారీ సంఖ్యలో భక్తులు హాజర య్యారు. ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో కళాకారులు వివిధ పురాణ, జానపద, ఆధ్యాత్మిక పాత్రల వేషధారణల తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నేరేళ్లమ్మ ఆలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర గంగమ్మ ఆలయం వరకు ఘనంగా సాగింది. ఆలయ పాలకమండలి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి కళాకారులు, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రసాదాల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, గంగమ్మ జాతర అనంతరం ఐదు మంగళవారాల పాటు మరు పొంగళ్ళు నిర్వహించడం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఆచారమని తెలిపారు. సంప్రదాయ వేషధారణల ద్వారా మన సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మిక విలువలు భావితరాలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని అమ్మవారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి కళాకారులు, గుణశేఖర్, ముని, వాసు, చంగల్ రాయలు, సిద్దవరం వెంకటాద్రి, కే ఎన్ రాజా, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కొండే చెంగారెడ్డి, పొన్నాల జేజిరెడ్డి, కర్నాటము మురళి, వెంకటాచలం, వాసుదేవ రెడ్డి, మునప్ప గారి మునినాథరెడ్డి, శ్రావణి, అరుణమ్మ, విగ్రహాల కళ్యాణి, సిద్ధమ్మ, పద్మావతి, అరుణ, జ్యోతి, లక్ష్మి, భక్తులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇంజనీరింగ్ పనుల పురోగతిపై టీటీడీ అదనపు ఈవో సమీక్ష



**తిరుమల, ఆంధ్రనాడు, జూన్ 2 :** టీటీడీ అదనపు ఈఓ సి.హెచ్ వెంకయ్య చౌదరి మంగళవారం నాడు ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో తిరుమలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సమావేశం శ్రీ పద్మావతి అతిథి భవనంలోని సుధర్మ సమావేశ మందిరంలో జరిగింది. ఇందులో భాగంగా ఆయన సివిల్, ఎలక్ట్రికల్, వాటర్ వర్క్సుకు సంబంధించిన పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు, కళ్యాణి చౌల్ట్రీస్ మరియు సీఆర్ఓలకు సంబంధించిన డిజైన్లను కూడా పరిశీలించారు. ఎస్వీ మ్యూజియంకు సంబంధించిన అభివృద్ధి పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించారు. ఈ పనులన్నింటినీ నిర్దేశిత సమయం లోపల పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ, ఎస్ఈ వేణుగోపాల్, ఈఈలు శ్రీనివాసరావు, సుధాకర్, డీఈ ఎలక్ట్రికల్ చంద్రశేఖర్, డిప్యూటీ ఈఓ హెల్త్, చీఫ్ మ్యూజియం ఆఫీసర్ సోమన్ నారాయణ, డిప్యూటీ ఈఓ రిసెప్షన్ భాస్కర్, జీఎం ఐటీ వెంకటేశ్వర్లు నాయుడు,వీజీఓ సురేంద్ర పాల్గొన్నారు

# తిరుపతి జిల్లాలో ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 82.7% హాజరు

**తిరుపతి, విద్య, వైద్యం, జూన్ 2, (ఆంధ్రనాడు) :** మే 2026 ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా ఈరోజు జరిగిన థియరీ పేపర్లకు తిరుపతి జిల్లాలో మంచి స్థాయిలో విద్యార్థుల హాజరు నమోదైంది. ప్రాంతీయ తనిఖీ అధికారి కార్యాలయం, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన హాజరు నివేదిక ప్రకారం, తిరుపతి జిల్లాలో జనరల్ కోర్సు కోసం 52 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, మొత్తం 3,633 మంది విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేశారు. అందులో 3,005 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 628 మంది గైర్హాజరయ్యారు. దీంతో జిల్లాలో హాజరు శాతం 82.7% గా నమోదైంది.

# జేఈఈ అడ్వాన్స్డ్‌లో మదర్ థెరిసా జూనియర్ కళాశాల విద్యార్థి ప్రతిభ



**పలమనేరు, ఆంధ్రనాడు, జూన్ 02 :** గత మే నెలలో దేశవ్యాప్తంగా జరిగిన జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షా ఫలితాల్లో పలమనేరులోని 'మదర్ థెరిసా జూనియర్ కళాశాల' విద్యార్థి సాయి షణ్ముఖ జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయిలో 6139వ ఆల్ ఇండియా ర్యాంకు సాధించి కళాశాల కీర్తిని దశదిశలా చాటారని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్రబాబు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థి సాయి షణ్ముఖతో పాటు, ఆయనకు వెన్నుదన్నుగా నిలిచిన తల్లిదండ్రులను కళాశాల చైర్మన్ సునీల్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజేంద్ర రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి, ఇతర అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. విద్యార్థి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యాజమాన్యం ఈ సందర్భంగా ఆకాంక్షించింది.

# నాదెళ్ల లక్ష్మీ రాజ్యం మృతి పట్ల మిట్స్‌లో తీవ్ర సంతాపం



**కురబలకోట – ఆంధ్రనాడు, జూన్ 2:** మదనపల్లి సమీపంలోని మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ నాదెళ్ల విజయభాస్కర్ చౌదరి సతీమణి, ఆర్.ఆర్.ఆర్. ఎడ్యుకేషనల్ అకాడమీ ట్రెజరర్ శ్రీమతి నాదెళ్ల లక్ష్మీ రాజ్యం అకాల మరణం పట్ల విశ్వవిద్యాలయ వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్ష్మీ రాజ్యం విద్యా, సేవా కార్యక్రమాల పట్ల ప్రత్యేక ఆసక్తి కనబరుస్తూ, మానవతా విలువ లను ఆచరణలో చూపిన వ్యక్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఆమె మృతి యూనివర్సిటీ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ప్రజల సందర్శనార్థం లక్ష్మీ రాజ్యం పార్థివ దేహాన్ని బుధవారం ఉదయం 10 గంటల నుండి మిట్స్ యూనివర్సిటీ ప్రాంగణం లోని నాదెళ్ల పెద్దప్ప నాయుడు బ్లాక్‌లో ఉంచనున్నట్లు తెలిపారు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఆమెకు అంతిమ నివాళులు అర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇక, లక్ష్మీ రాజ్యం అకాల మరణం నేపథ్యంలో బుధవా రం యూనివర్సిటీకి సెలవు ప్రకటించినట్లు వైస్ ఛాన్సలర్ తెలిపారు.

# హైకోర్టు ఉత్తర్వులు ఉల్లంఘిస్తున్న ఎండోమెంట్ ఈఓ

**- స్టేటస్ కో ఉన్నప్పటికీ కోర్టు ఆదేశాలు బేఖాతరు**



**పుంగనూరు, ఆంధ్రనాడు, జూన్ 2:** పుంగనూరు పట్టణంలోని శ్రీ విరూపాక్షి మారెమ్మ ఆలయాన్ని దేవదాయ, ధర్మాదాయశాఖ స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తే.. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తే యథాస్థితి కొనసాగించాల్సిందిగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని శ్రీ విరూపాక్షి మారెమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షుడు, ఆలయ వ్యవస్థాపక కుటుంబసభ్యుడు ఎం .నందకుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ మారెమ్మ దేవాలయానికి సంబంధించి మార్చి 16న ఇచ్చిన హైకోర్టు ఉత్తర్వుల్లో స్టేటస్ కో కొనసాగించాలని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(ఈఓ) నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరిస్తున్నారన్నారు. దౌర్జన్యంగా ఆలయంలో హుండీలు పగలగొట్టడం, సీసీ కెమెరాలు తొలగించడం లాంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇదిలా ఉండగా, ప్రతినెలా అమావాస్య రోజు దిష్టి నిమ్మకాయలు, గుమ్మడికాయలు, టెంకాయలు, కంకణాలు అమ్ముకునేందుకు ఏడాది కాలపరిమితితో జూన్ 5న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు పత్రికా ప్రకటన ఇచ్చారన్నారు. ఈ ప్రకటన పూర్తిగా చట్టవిరుద్ధమని, కోర్టు ధిక్కారమని పేర్కొన్నారు. ఆలయంలో జరగాల్సిన కైంకర్యాలు, అర్చకులు, సిబ్బందికి జీతభత్యాలు సొంత నిధుల నుంచి చెల్లించడం జరుగుతోందన్నారు. పుంగనూరు పట్టణ ప్రజలు ఈ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకోవాలని, హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించవద్దని ఎండోమెంట్ అధికారులకు తెలుపుతున్నామన్నారు.

# గ్యాస్ సిలిండర్ పేలి భారీ అగ్నిప్రమాదం.. తీవ్ర ఆస్తి నష్టం

- తిరుచానూరు వసూంధరా నగర్‌లో ఘటన
- ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రాణాపాయం



**తిరుచానూరు – ఆంధ్రనాడు, జూన్ 2 :** తిరుచానూరు పంచాయతీ పరిధిలోని వసూంధరా నగర్‌లో మంగళవారం గ్యాస్ సిలిండర్ పేలడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించి తీవ్ర ఆస్తి నష్టం జరిగింది. ఘటన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం మేరకు, సోలార్ ప్యానెల్ సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్న శరత్ కుటుంబ సభ్యులతో కలిసి వేసవి సెలవుల నిమిత్తం నెల రోజులుగా ఇంటికి దూరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఫ్రిజ్ దెబ్బతినడంతో పాటు గ్యాస్ సిలిండర్ పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు సమాచారం. మంటలు వేగంగా వ్యాపించి ఇంట్లోని ఫర్నిచర్, గృహోపకరణాలు, ఇతర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో భారీ మొత్తంలో ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదం దృష్ట్యా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేసి ఫ్యూజ్ క్యారేజీలను తొలగించారు. అకస్మాత్తుగా సంభవించిన ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఘటనపై తిరుచానూరు పోలీసులు విచారణ చేపట్టారు.



# ఎస్వీయూలో వ్యర్థాల నుంచి ఇంధనం..

**తిరుపతి, విద్య, వైద్యం జూన్ 2, (ఆంధ్రనాడు):** చెత్తే సంపద.. తిరుపతిలో జీరో రెసిడ్యూ టెక్నాలజీ పరీక్ష విజయవంతమైన పైలట్ ప్రయోగం వీసీ పర్యవేక్షణలో నిర్వహణ.. జీరో రెసిడ్యూ సాంకేతికతపై అధికారుల ప్రశంసలు వ్యర్థాల నిర్వహణలో వినూత్న మార్పులకు దారితీసే రామ్‌చరణ్ పైరోలిసిస్ (ఆర్‌పీఆర్) సాంకేతికతపై నిర్వహించిన పైలట్ ప్రాజెక్టు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విజయవంతంగా పూర్తయింది. మే 10 నుంచి 22 వరకు నిర్వహించిన ఈ ప్రయోగాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ తాటా నరసింహారావు పర్యవేక్షించారు. ఆక్సిజన్ రహిత, పూర్తిగా మూసివేసిన రియాక్టర్‌లో నిర్వహించిన ఈ ప్రక్రియలో వ్యర్థాలను ఎలాంటి దహనం లేకుండా ఉపయోగకర ఉత్పత్తులుగా మార్చారు. సాధారణ ఇన్సినరేషన్ విధానాల్లో ఉత్పత్తి అయ్యే పొగ, విషవాయువులు, డయాక్సిన్లు, భారీ లోహాల కాలుష్యాన్ని ఈ సాంకేతికత ద్వారా నివారించవచ్చని నిపుణులు తెలిపారు. తిరుపతిలో రోజువారీగా ఉత్పత్తి అయ్యే వివిధ రకాల వ్యర్థాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ పుష్ప వ్యర్థాలు, కొబ్బరి చిప్పలు, వంటింటి వ్యర్థాలు, చేపలు, రొయ్యలు, కోళ్ల వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, పాత టైర్లు తదితర పది రకాల వ్యర్థాలపై ప్రయోగాలు నిర్వహించారు. ప్రతి ప్రయోగంలోనూ ద్రవ ఇంధనం, బయోఫ్యూయల్, ఎస్టర్లు, కార్బన్ బ్లాక్, యాక్టివేటెడ్ కార్బన్, ఎరువులు వంటి రెండు ఉపయోగకర ఉత్పత్తులు లభించగా, ఎలాంటి వ్యర్థ అవశేషాలు మిగలకపోవడం విశేషంగా నిలిచింది. వ్యర్థాలను ముందుగానే వేరు చేయాల్సిన అవసరం లేకుండా నేరుగా ప్రాసెస్ చేయగలగడం ఈ సాంకేతికత ప్రత్యేకతగా పరిశోధకులు పేర్కొన్నారు. 'వేస్ట్ టు వెల్త్' భావనను ఆచరణలో చూపించే ఈ విధానం భవిష్యత్తులో పట్టణ వ్యర్థాల నిర్వహణకు సమర్థవంతమైన పరిష్కారంగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతి నాయుడు, రెక్టర్ అప్పారావు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ అధికారి రవి పుల్లగూర, డాక్టర్ వరదరాజులు, ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల ప్రతినిధులు, చెన్నైకి చెందిన ఎంటిటీ–1 వాల్యూ ఎమిషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు తుషార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యర్థాల నుంచి ఆర్థిక విలువ కలిగిన ఉత్పత్తులను తయారు చేసే ఈ సాంకేతికతను విస్తృత స్థాయిలో అమలు చేసే అవకాశాలపై సమావేశంలో చర్చించినట్లు నిర్వాహకులు తెలిపారు.





# నవచేతనతో చిన్నారుల అభివృద్ధికి బలమైన పునాది

- తొలి 1,000 రోజులు కీలక దశగా గుర్తింపు
- అంగన్‌వాడీ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు

**కురబలకోట, ఆంధ్రనాడు, జూన్ 02 :** పిల్లల జీవితంలో తొలి ఆరు సంవత్సరాలు, ముఖ్యంగా తొలి 1,000 రోజులు అత్యంత కీలకమని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ దశలో సరైన పర్యవేక్షణ, మద్దతు అందిస్తే వారి భవిష్యత్ అభివృద్ధి మెరుగవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో 'ఏ పిల్లవాడూ అవకాశాల్లో వెనుకబడకూడదు' అనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నవచేతన (నవచేతన) కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. 0--6 సంవత్సరాల పిల్లల అభివృద్ధిని ప్రారంభ దశలోనే అంచనా వేయడానికి రూపొందించిన ఈ మొబైల్ ఆధారిత డిజిటల్ స్క్రీనింగ్ వ్యవస్థ, కృత్రిమ మేధస్సు (ఏఐ ) సాంకేతికతతో పనిచేస్తుంది. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలకు శాస్త్రీయ, ప్రమాణీకృత సాధనాన్ని అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి చిన్నారి అభివృద్ధిని క్రమబద్ధంగా పరిశీలించి, ప్రత్యే క శ్రద్ధ అవసరమైన పిల్లలను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం లభిస్తుంది. అలాగే తల్లిదండ్రులకు అభివృద్ధి మైలురాళ్లు, స్టిమ్యులేషన్, స్క్రీనింగ్ ప్రాధాన్యంపై అవ గాహన పెంపొందుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జూన్ 2న రా యచోటి, రాజంపేట డివిజన్‌లకు, జూన్ 3న మదనపల్లి డివిజన్‌కు శిక్షణలు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్ర మంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి కే. హై మావతి, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి లక్ష్మీ నర్సయ్య, రా యచోటి, రాజంపేట డివిజన్‌ల సీడీపీఓలు, సూపర్వైజర్లు, డీఈఐసీ సభ్యులు, మండల మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# కుప్పం పొన్నాంగూరు జడ్పీహెచ్ఎస్‌లో 46%కే పదో తరగతి ఉత్తీర్ణత విచారణకు పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ డిమాండ్

**తిరుపతి, విద్య, వైద్యం జూన్ 2, (ఆంధ్రనాడు) :** కుప్పం మండలం పొన్నాంగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాలు ఘోరంగా పడిపోవడంపై ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరహరి శిఖరం చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేసి 25 ఏళ్లు అవుతున్నప్పటికీ, ఈ ఏడాది కేవలం 46% మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారని సంఘం పేర్కొంది. మొత్తం 76 మంది పరీక్షకు హాజరు కాగా, 26 మంది బాలురిలో 7 మంది, 50 మంది బాలికల్లో 28 మంది మాత్రమే పాసయ్యారు. గతంలో 70-80% మధ్య ఉన్న ఉత్తీర్ణత శాతం ఒక్కసారిగా పడిపోవడం వెనుక ప్రధానోపాధ్యాయురాలి నిర్లక్ష్యం ఉందని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు అందాయని తెలిపింది. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి సౌకర్యాలు కల్పించినా, పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ఈ పాఠశాలలో ఫలితాలు నిరాశపరిచాయని సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. కుప్పం మండల సగటు ఉత్తీర్ణత 64% ఉండగా, ఇదే మండలంలో రాబర్ట్‌సన్‌పేట జడ్పీహెచ్ఎస్‌లో 88%, వానగుట్టపల్లిలో 86%, చిన్న ఒబ్బలో 83% ఉత్తీర్ణత నమోదైంది. మరో పీఎం శ్రీ స్కూల్ అయిన కుప్పం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 63% ఉత్తీర్ణత వచ్చింది. అక్కడ ఎస్. జానకి 591 మార్కులతో టాప్ చేయగా, పొన్నాంగూరులో అత్యధిక మార్కు 540 మాత్రమే. మనబడి-నాడు-నేడు పనుల్లో అక్రమాలు, పీఎం శ్రీ నిధులు, సీఆర్సీ నిధుల దుర్వినియోగంపైనా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పిఏపి డిమాండ్ చేసింది. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరింది.



7
ANDHRANADU
TELUGU DAILY
బుధవారం
03.06.2026
తిరుపతి – చిత్తూరు
అన్నమయ్య– అనంతపురం
ఆంధ్రనాడు

# ఆఫ్ఘనిస్థాన్‌తో ఏకైక టెస్టు..
# చండీగఢ్ చేరుకున్న టీమిండియా

**- శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో బరిలోకి దిగనున్న టీమిండియా- జట్టుతో పాటు కెప్టెన్ గిల్, వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్, పంత్, నితీశ్ రెడ్డి- గత ఏడాది సౌతాఫ్రికా చేతిలో ఓటమి తర్వాత భారత్ ఆడుతున్న తొలి టెస్ట్- 2018 తర్వాత భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరగనున్న రెండో టెస్ట్ మ్యాచ్ ఇది**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 ముగిసిన తర్వాత భారత క్రికెట్ జట్టు తిరిగి టెస్ట్ ఫార్మాట్‌పై దృష్టి సారించింది. ఆఫ్ఘనిస్థాన్‌తో జరగనున్న ఏకైక టెస్టు మ్యాచ్ కోసం శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా మంగళవారం చండీగఢ్‌కు చేరుకుంది. ఇక్కడి ముల్లన్‌పూర్‌లోని మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జూన్ 6, శనివారం నుంచి ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది.

నగరానికి చేరుకున్న భారత జట్టు నేరుగా టీమ్ హోటల్‌కు వెళ్లింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు కొత్తగా వైస్ కెప్టెన్ బాధ్యతలు చేపట్టిన కేఎల్ రాహుల్, వికెట్ కీపర్–బ్యాటర్ రిషభ్ పంత్, యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి తదితరులు జట్టుతో పాటు కనిపించారు. రాబోయే రోజుల్లో జట్టు ప్రాక్టీస్ సెషన్లను ప్రారంభించనుంది.

గత ఏడాది స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో 2–0 తేడాతో ఓటమి పాలైన తర్వాత భారత్ ఆడుతున్న తొలి టెస్టు మ్యాచ్ ఇదే. ఈ మ్యాచ్ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పరిధిలోకి రానప్పటికీ, ఈ ఏడాది చివర్లో శ్రీలంక, న్యూజిలాండ్ పర్యటనలకు సన్నాహకంగా ఇది టీమిండియాకు చాలా కీలకం.

అనుభవం, యువ ప్రతిభ కలయికతో ఉన్న ఈ జట్టుతో టెస్టుల్లో తిరిగి లయను అందుకోవాలని భారత్ భావిస్తోంది. భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య టెస్టుల్లో ఇది రెండో ముఖాముఖి. 2018లో బెంగళూరు వేదికగా ఆఫ్ఘనిస్థాన్ తమ అరంగేట్ర టెస్టును భారత్‌తోనే ఆడింది. ఆ మ్యాచ్‌లో భారత్ కేవలం రెండు రోజుల్లోనే ఇన్నింగ్స్ 262 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఎనిమిదేళ్ల తర్వాత ఈ రెండు జట్లు మళ్లీ టెస్టు ఫార్మాట్‌లో తలపడబోతున్నాయి.






# సింధు శుభారంభం

తొలిరౌండ్ లోనే ఓడిన మాల్విక, శ్రీకాంత్ ఇండోనేషియా ఓపెన్

జకార్తా: ఇండోనేషియా ఓపెన్ లో పివి సింధు శుభారంభం చేసింది. మంగళవారం జరిగిన తొలి రౌండ్ పోటీలో సింధు వరుససెట్లలో థాయ్ లాండ్ కు చెందిన బుసానన్ ఒంగ్ బ్రుంగ్ఫన్ ఓడించింది. తొలి గేమ్ లో గట్టి పోటీనిచ్చినా ఆ సెట్‌ను 25–23తో గెలిచిన సింధు.. రెండో సెట్‌లో దూకుడుగా ఆడి 21–16తో చేజిక్కించుకొని ప్రి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. ప్రి క్వార్టర్స్ లో వరల్డ్ నంబర్ 1 అన్ సే యంగ్(దక్షిణ కొరియా)ను ఢీకొట్టనుంది. ఇక రెండుసార్లు ఒలింపిక్ విజేతగా చరిత్ర సృష్టించిన పివి సింధు చాలా రోజులకు టాప్–10 ర్యాంక్ కు ఎగబాకింది. గత రెండేళ్లుగా పలు టోర్నీల్లో క్వార్టర్స్, సెమీస్‌లోనే నిష్క్రమిస్తున్న తెలుగు తేజం.. ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000లో విజయంతో పదో ర్యాంక్ పట్టేసింది. జూన్ 1 సోమవారం ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బిడబ్ల్యుఎఫ్) ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో సింధు 11వ స్థానంలో నిలిచింది. మంగళవారం వరస సెట్లలో థాయ్‌లాండ్ షట్లర్‌ను ఓడించడం ద్వారా ఒక స్థానం ఎగబాకి పదో ర్యాంక్‌ను సొంతం చేసుకుంది.

ఇక పురుషుల సింగిల్స్ లో కిదాంబి శ్రీకాంత్, లక్ష్యసేన్ తొలి రౌండ్ లోనే ఓటమిపాలయ్యారు. కిదాంబి శ్రీకాంత్ 19–21, 15–21తో జపాన్ కు చెందిన టనాకా చేతిలో ఓటమిపాలయ్యాడు. మరో మ్యాచ్ లో లక్ష్యసేన్ 19–21, 16–21తో ఫర్హాన్(ఇండోనేషియా) చేతిలో ఓడాడు. పురుషుల డబుల్స్ లో హంసకరణ్–అర్జున్ జంట 21–18, 21–10తో మలేషియా జంటను చిత్తుచేయగా.. మిక్స్ డ్ డబుల్స్ లో త్రీసా జోలీ–పుల్లెల గోపీచంద్ జంట 14–21, 12–21తో ఇండోనేషియా జంట చేతిలో ఓడారు. ఇక మిక్స్ డ్ డబుల్స్ లో తానీసా కాస్ట్రో–ధృవ్ కపిల జంట 11–21, 10–21తో 6వ సీడ్, చైనా జంట చేతిలో చిత్తుగా ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించారు.



# ధనుష్ రాజకీయ రంగప్రవేశంపై తండ్రి కస్తూరి రాజా ఆసక్తికర వ్యాఖ్యలు!

రాజకీయాల్లోకి వచ్చే హక్కు అందరికీ ఉంటుందన్న ధనుష్ తండ్రి కస్తూరి రాజా

తన మనవళ్లు కూడా ఆ మార్గాన్ని ఎంచుకోవచ్చని వ్యాఖ్య

ధనుష్ అసలు పేరు వెంకటేశ్ ప్రభు అని వెల్లడి

కోలీవుడ్ స్టార్ ధనుష్ భవిష్యత్తులో రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్నారా?... ఇప్పుడు ఇదే చర్చనీయాంశంగా మారింది. తమిళనాడు రాజకీయాల్లో విజయ్ ఎంట్రీ తర్వాత ఇప్పుడు ధనుష్ గురించి కూడా ఇలాంటి చర్చలే సాగుతున్నాయా? అంటే.. అవుననేలా ధనుష్ తండ్రి, ప్రముఖ సీనియర్ దర్శకుడు కస్తూరి రాజా చేసిన తాజా వ్యాఖ్యలు సరికొత్త ఊహాగానాలకు తెరలేపాయి. చెన్నైలో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి రాజాను.. ధనుష్ రాజకీయ రంగప్రవేశంపై మీడియా ప్రశ్నించగా, ఆయన ఆ అవకాశాన్ని కొట్టిపారేయకుండా చాలా ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు.

రాజకీయాల్లోకి రావాలనుకుంటే ఎవరికైనా ఆ హక్కు ఉంటుందని, భవిష్యత్తులో తన కుమారులే కాదు, తన మనవళ్లు కూడా ఆ మార్గాన్ని ఎంచుకోవచ్చని కస్తూరి రాజా వ్యాఖ్యానించారు. ఈ ఓపెన్ స్టేట్‌మెంట్‌తో ధనుష్ భవిష్యత్తులో ఎప్పుడైనా పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందనే చర్చ అభిమానుల్లో, రాజకీయ వర్గాల్లో జోరందుకుంది. ధనుష్ అసలు పేరు 'వెంకటేష్ ప్రభు' అని, ఆ తర్వాతే సినిమాలో ఆ పేరు మార్చుకున్నాడని చెప్పారు. ఎయిర్‌పోర్టుల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో తన కొడుకును 'ధనుష్ కె. రాజా' అని పిలుస్తుంటే ఒక తండ్రిగా తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా అనిపిస్తుందని ఆయన పంచుకున్నారు.

# అభిమానులకు పుట్టినరోజు కానుక

హీరో బాలకృష్ణ, దర్శకుడు గోపీ చంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం ఇప్ప టికే మంచి బజ్ క్రియేట్ చేస్తోంది.

'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ కావడంతో అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. బాలకృష్ణ పుట్టినరోజు సంద ర్భంగా ఈనెల 10న ఈ చిత్రానికి సంబంధించిన ఓ భారీ అప్డేట్‌ను విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది.

ఈ మేరకు విడుదల చేసిన పోస్టర్లో ఉన్న ట్యాగ్‌లైన్ బాలకృష్ణను సరికొత్త అవతారంలో చూపించ బోతున్న సంకేతాలు ఇస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో శరవేగంగా జరుగు తోంది.






# స్పిరిట్ లో నదియా

ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్' సినిమాను డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్నారు. టీ–సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, 'క్రిష్' ఫేమ్ వివేక్ ఒబెరాయ్ పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది. 'స్పిరిట్'లో నటి నదియా ఓ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఈ సినిమా షూటింగ్ జరుగుతుండగా, ఆమె షూటింగ్ సెట్‌లోకి అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. ప్రభాస్, నదియా కాంబోలో ఇప్పటికే 'మిర్చి' సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో ప్రభాస్ తల్లి పాత్రలో నదియా నటించగా, తల్లీకొడుకులుగా ప్రభాస్, నదియా కాంబోకు మంచి క్రేజ్ ఏర్పడింది.

# యూట్యూబ్‌లోకి 'అరేయ్ ఆపండ్రా'




క్రియేటివ్ థింగ్స్ గ్యాంగ్ బ్యానర్‌పై అశోక్ నిమ్మల నిర్మాణంలో, తల్లాడ సాయికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'అరేయ్ ఆపండ్రా'. సుదర్శన్, భద్రం, సాయికృష్ణ తల్లాడ ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా మే 15న థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. థియేటర్లలో పర్వాలేదనిపించిన ఈ సినిమా ఇప్పుడు టాలీవుడ్ టైమ్స్ అనే యూట్యూబ్ ఛానెల్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇదే అంశంపై దర్శకుడు తల్లాడ సాయికృష్ణ స్పందిస్తూ, "త్వరలో ఒక ఓటీటీలో మా సినిమా స్ట్రీమింగ్ అవుతుంది. అందుకోసం ఇంకా సమయం పడుతుంది. ఈ గ్యాప్‌లో ప్రేక్షకులకు వినోదం అందించాలని టాలీవుడ్ టైమ్స్ యూట్యూబ్ ఛానెల్ ద్వారా ప్రేక్షకులకు ఉచితంగా అందిస్తున్నాం" అని తెలిపారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. వెంకటేష్ సంగీతం అందించారు.




Printed, Published Edited and Owned by M.HARIBABU, Printed at AKSHARA PRINTERS, 1st Floor, SSS Complex, Air Bypass Road, Tirupati Town, Tirupati District, A.P., Published at AKSHARA PUBLICATIONS, Tirupati, Editor : M.Hari Babu , Cell : 9490400684, RNI: 2009/28733